RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 04 సంచిక: 05 పేజీలు: 12 గురువారం 12 జూన్ 2025



## కాంగ్రెస్‌లోకి నో ఎంట్రీ..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించే అవకాశం లేదని స్పష్టం చేశారు.రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుల విషయంపై స్పందించిన సీఎం రేవంత్, ఢిల్లీలో ఈ అంశంపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు. తాను హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాతనే మంత్రులతో సంప్రదించి శాఖల కేటాయింపులు జరిపామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానంతో కేవలం కర్ణాటక కులగణన అంశంపై మాత్రమే చర్చలు జరిగినట్లు తెలిపారు.

## జగన్ కాన్వాయ్ పై రాళ్లతో దాడి

ప్రజా గొంతుక డెస్క్ ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో సీఎం జగన్ పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. జగన్ కాన్వాయ్ వెళ్లే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు, చెప్పుల తో దాడికి దిగారు.ఘటనలో ఓ కానిస్టేబుల్‌కి గాయాలు కాగా, అక్కడే ఉన్న ఓ మహిళ కూడా గాయపడ్డారు. ఆకస్మికంగా చోటు చేసుకున్న ఈ దాడితో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఘటనాస్థలికి వెంటనే భారీ సంఖ్యలో పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు తీసుకున్నారు





Komatireddy Raj Gopal Reddy @rajgo... · 1h

తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను.

నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చాను.

ఈరోజ నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను.

నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నాను.

8 27 112 2.4K

## నా రాజకీయ ప్రయాణం ఆగదు.

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి దక్కకపోవడంపై తాజాగా రాజగోపాల్ రెడ్డి స్పందించారు.నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## కేసీఆర్ ను కాళేశ్వరం కమిషన్ విచారణ



ప్రజా గొంతుక డెస్క్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగిందికాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు.



## తల్లికి వందనం అమలుకు గ్రీన్ సిగ్నల్

ప్రజా గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. సూపర్ సిక్స్ లో మరో ముఖ్యమైన హామీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగాజూన్ 12) తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేయనున్నారు.తల్లికి వందనం నిధుల విడుదలకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి 15వేలు జమ కానున్నాయి. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది ప్రభుత్వం.ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మ్యానిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయించారు సీఎం చంద్రబాబు. 67లక్షల 27వేల 164 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప జేయనున్నారు. తల్లికి వందనం స్కీమ్ కింద తల్లుల ఖాతాల్లో రూ.8వేల 745 కోట్లు జమ చేయనుంది ప్రభుత్వం.1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేయనున్నారు

## మూడు పథకాలు పెద్ద స్కామ్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు పథకాలు పెద్ద స్కామ్ అని పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి, మిషన్ భగీరథపథకాలు భారీ మోసం అని, వీటిలో ఆ పార్టీ కీలక నేతలు ఇష్టారీతిన దండుకున్నారని మండిపడ్డారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ బలగాన్ని పెంచుకొని, ప్రజలపై దౌర్జన్యం చేశారని అన్నారు. తెలంగాణ జాతిపితను అని ప్రకటించుకున్న కేసీఆర్, నేడు విచారణ కమిషన్ ముందు నిలుచున్నారని ఎద్దేవా చేశారు. ఏ తప్పు చేయకపోతే ఈరోజు ఈ గతి ఎందుకు పడుతుంది అని ప్రశ్నించారు. తప్పు చేసినవారు ఎంతటి వాళ్ళైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

# భూభారతి సదస్సును చిన్న కొండూరు ప్రజలు వినియోగించుకోవాలి

మండల్ సేవాదళ్ అధ్యక్షులు తీగుళ్ల చంద్రయ్య
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య మాట్లాడుతూ భూభారతి చట్టం సదస్సు ఈనెల 12న చిన్న కొండూరు గ్రామంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ప్రతి భూ సమస్యను గ్రామ ప్రజలు తీసుకెళ్లి సమస్యల పరిష్కారం సులభతరం చేసుకోవాలని మరియు కబ్జా కాలం నుంచి పట్టాదార్ పాస్బుక్ వరకు ప్రభుత్వమే భూభారతి ద్వారా రైతులకు ఈ చట్టం బడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తున్న అని తెలిపారు.




# రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, రైతు భరోసా, రుణమాఫీ పథకాలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో అచ్చంపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయ సిబ్బంది శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు.ధర్నాకు వర్ధం సైదులు యాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్ పాల్గొన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేయకుండా, విత్తనాలు, ఎరువులు కూడా సరఫరా చేయకుండా ప్రభుత్వం విఫలమైందని దేశ్యానాయక్ విమర్శించారు. "బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తే, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు చేపడతాం" అని హెచ్చరించారు.ధర్నాలో సిపిఎం సీనియర్ నాయకులు బి. రాములు, శివకుమార్, జి. పర్వతాలు, వెంకటయ్య, బక్కయ్య, రైతులు పర్వతాలు, తిరుపతయ్య, వెంకటమ్మ, రజిత, లక్ష్మి, సాగర్, రవి నాయక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియా వ్యాధి భాదితుల సహాయార్థం జూన్15న హాలియా పట్టణంలో రక్తదాన శిబిరం కార్యక్రమం పొస్టర్ ఆవిష్కరించిన..

హాలియా పట్టణ సి ఐ.సతీష్ రెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:11

అమీర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరం కార్యక్రమం పొస్టర్ ఆవిష్కరించిన హాలియా పట్టణ సి ఐ.సతీష్ రెడ్డి,అమీర్అలీ నాగార్జున సాగర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు యం డి.మజహార్ ముహియొద్దిన్ నాగార్జున సాగర్ నియోజకవర్గఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్.అన్వరుద్దిన్,హాలియా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, డాక్టర్ బాలు, గౌస్ బాబ,ఖాజ మైనోద్దిన్, సత్తార్ అలి, పి.కృష్ణ, జాని,తదితరులు పాల్గొన్నారు




# ఈనెల 14న లోక్ ఆదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

పరిగి డిఎస్పి శ్రీనివాస్ ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



ఈనెల 14న లోక్ అదాలత్ ను పరిగి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిఎస్పి శ్రీనివాస్ సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి డివిజన్ పరిధిలోని ప్రతి మండలాల పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రతి కేసును పారదర్శికంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు, అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చర్వ చూపాలన్నారు రిసెప్షన్ రైటర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సవర్ణవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసే అభివృద్ధి చేయాలని అన్నారు వివిధ కేసుల్లో బాధితులు ఉన్న ప్రజలకు ఇదొక సువర్ణ అవకాశం కోర్టులో ఎప్పటినుంచో ఉన్న కేసులను రాజి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోకాదాలత్ పనిచేస్తుందని అధిక సంఖ్యలో క్రిమినల్ సివిల్ బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోకాలను పరిష్కరించుకొవాలని సూచించారు జాతీయ లోక్ అదలాత్ రాజి జరిగిన కేసుల్లో సత్వర న్యాయం జరుగుతుందని కక్ష దారులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# ప్రభుత్వాసుపత్రిలో 20 నెలల బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం.

ఏడు గంటల్లోనే కేసును చేదించిన నల్లగొండ జిల్లా పోలీసులు...
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:11

నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా టీం ఏర్పడి గాలింపు...సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తులను గుర్తించి తల్లి ఒడికి చేర్చిన నల్లగొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి...తల్లిదండ్రులకు మోసపూరిత మాటలు చెప్పి వారు లేని సమయంలో బాలుడని కిడ్నాప్ చేసిన కీలేడిలు...ఇంటికి మగ దిక్కు లేదని బాలుడిని కిడ్నాప్ చేసి హైదరాబాద్కు తరలించే ప్రయత్నం...గుండాల మండలము పెద్ద పడిశాల గ్రామంలోని కిడ్నాపర్ల ఇంటి వద్ద నుండి నుండి బాలుడిని సురక్షితంగా పట్టుబడి చేసిన జిల్లా పోలీసులు...చాకచక్యంగా వ్యవహరించి కిడ్నాప్ కేసును సుఖాంతం చేసిన డిఎస్పి శివరామిరెడ్డి మరియు టూ టౌన్ సీఐ రాఘవరావు, జిల్లా పోలీస్ బృందంను జిల్లా ఎస్పీ అభినందించారు...

# అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట అంగన్వాడి టీచర్ కుషనపల్లి మీనా

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం : మాదారం టౌన్షిప్ పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప సూపర్వైజర్ రమాదేవి ఆదేశానుసారం అంగన్వాడి సెంటర్ 3 టీచర్ కుశనపల్లి మీనా ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అలాగే ఈరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీనా ,అంగన్వాడీ ,తల్లులు, కిషోర బాలికలు,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బల్మూర్ వెంకట్

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులుకాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులను మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ నియమక పత్రాలని విడుదల చేసింది అందులో భాగంగా గౌరవనీయులు %మీాజ% బల్మూర్ వెంకట్ గారిని తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది నిన్న హైదరాబాద్ లోని %మీాూా% క్వార్టర్స్లో హుజురాబాద్ నియోజకవర్గనికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గౌ "%మీాజ% బల్మూర్ వెంకట్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో యువజనకాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్ నియోజకవర్గం కార్యదర్శి ఉమ్మడి సందీప్ జమ్మికుంట పట్టణ %చీాఖ×% అధ్యక్షులు బిసది వంశి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప దేవాలయం పై జరిగిన అవినీతి

తెలంగాణ చీఫ్ సెక్రటరీ వినతిపత్రంఅందజేసిన సిలివేరు శ్రీకాంత్..
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అవినీతి జరుగుతున్నది అని సీలివెరీ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి 2006 నుండి 2025 వరకు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులు కానుకలుగా ఇచ్చిన కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆలయాన్ని తామే నిర్మించినట్టుగా కొందరు అవినీతికి పాల్పడుతున్న వారి పై శాఖపరంగా, చట్టపరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను కాపాడవలసిందిగా తెలంగాణ చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం అందజేయడం జరిగింది అని శ్రీకాంత్ అన్నారు. అయ్యప్ప దేవాలయానికి భక్తులు విరాళాలుగా అందించిన కోట్లాది రూపాయలు మార్పిడి చేసుకొని, లెక్కలు చూపకుండా దండుకుంటున్నారన్నారు. కొందరు వ్యక్తులు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయానికి సంబందించిన సోమ్మును వారి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకొంటున్నారన్నారు. అయ్యప్ప భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూములపైన ఎండోమెంట్ కమీషనర్ కు సరెండర్ చేసి ఎండోమెంట్ ఇ.డి. ద్వారా ఎంక్వేయరీ చేయించి, కోట్లాది రూపాయలు డబ్బులను దుర్వినియోగం చేసిన వారి పై శాఖవరంగా, చట్టవరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను కాపాడవలసిందిగా కోరారు.

# కేసీఆర్ కు మద్దతుగా కుత్బుల్లాపూర్ఎమ్మెల్యేభారీ ర్యాలీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ గోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవనున్న నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బూర్గుల రామకృష్ణ రావు భవన్ కు తరలివెళ్లగా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి క్లాసులు జూన్ 22,23 తేదీలలో జయప్రదం చేయండి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:11

కట్టంగూరు మండల కేంద్రంలో కరపత్ర%శీ% ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ, గాదే నరసింహ, బొల్లు రవీందర్,సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, కే వి పి ఎస్ నార్కెట్ పల్లి మండలం కార్యదర్శి దండు రవి, కేతేపల్లి మండలం కార్యదర్శి వంగూరు వెంకన్న, పెరిక మల్లయ్య,కట్టంగూర్ ఉపాధ్యక్షులు పుదుటి నరహరి తదితరులు పాల్గొన్నారు



## బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ స్వీట్ హౌస్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో షేక్ జహంగీర్,అనిఫ్ ఫాతీమా, సయ్యద్ ఖాజామీయ,బోరారాం, కిషోర్, వైష్ణవ్,మహమ్మద్ తౌఫిక్, మహమ్మద్ రజాక్, మోటే శ్రీనివాస్,మహమ్మద్ షాకీర్, సూర్వి భారత్ గౌడ్,రామకృష్ణ రెడ్డి, అఖిల్ సాయి గౌడ్, హీరలాల్, మనోహర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.





## మంచిర్యాల నియోజకవర్గానికి నేనే రాజు నేనే మంత్రి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల బుధవారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీజేపీ, బీఆరెస్ పార్టీలు సంబరాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉందని రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి అయితే ఆరెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజక వర్గానికి నేనే మంత్రి నేనే రాజు అని స్పష్టం చేశారు. ఎవరి జోక్యం ఇక్కడ అవసరం లేదని సూచించారు. డిసెంబర్ నాటికి విస్తరణ పనులు మంచిర్యాల లోని ప్రధాన వీధుల సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. వర్షాల ఆకటంకం లేకపోతే డిసెంబర్ నాటికి రోడ్ల విస్తరణ, భూగర్భ మురికి కాలువల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. రోడ్లు విస్తారంగా ఉంటేనే భావితరాలకు అభివృద్ధి ని అందించిన వారం అవుతామన్నారు. కొంత మందికి రోడ్ల విస్తరణ లో నష్టం జరిగినా తర్వాత కాలంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని తెలిపారు. విశ్వనాథ ఆలయం దుకాణాల సముదాయం కూల్చి వేతకు అనుమతి లభించిందని గురువారం ఉదయం కూల్చివేతలు ఉంటాయని తెలిపారు. వేంపల్లి లో ఐటీ పార్కుకు ఆమోద ముద్రపడిందని చెప్పారు. ఆటోనగర్ , పరిశ్రమలు ఏర్పాటు తో అభివృద్ధి తో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నేడే జిల్లా కేంద్రంలో బిజెపి కార్యకర్తల ముఖ్య సమావేశం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 11:

మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం సంకల్పంతో పాటు వివిధ పార్టీ కార్యక్రమాలపై చేర్చించనున్నట్లు తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు పై కృషి చేయాలని కార్యకర్తలకు,నాయకులకు అవగాహన కల్పించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, ఎండల లక్ష్మీనారాయణ హాజరుకానున్నారు. కావున జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయగలరు.



## అమరవీరుల సాక్షిగా నిరసన

టి యుజిజేఏసీహైదరాబాద్ జూన్ 11 గన్ పార్క్ ప్రజా గొంతుక డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు గుర్తించకపోవడం దారుణమని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా వేదిక గన్ పార్క్ అమరవీళ్ల స్థూపం వద్ద నల్ల చీరలతో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మహిళా వేదిక మద్దతుగా టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్. రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి అనేకమంది బలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే నేటి పాలకులు ఇప్పటివరకు ఉద్యమకాలను గుర్తించకపోవడం దారుణం అన్నారు జార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తున్నదని మరి మన ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో అర్థం కావడం లేదని వారన్నారు ఇప్పటికే ఉద్యమకారులు అనేకమంది వయసు మీద పడి ఆర్థికంగా నష్టపోయి బాధపడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి గౌరవించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీ బత్తుల సోమయ్య చంద్రశేఖర్ ప్రసాద్.జనరల్ సెక్రటరీ సంగిశెట్టి క్రిస్టఫర్. తుల్జా రెడ్డి.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి సూదమల్ల అంజలి లక్ష్మీకాంతమ్మ ఊల్లంగి.పద్మ. బాకారం లావణ్య ధనలక్ష్మి అరుణ చరిత. సుజ్జి. గడ్డమీది పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బత్తుల విప్లవ్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, నాయకులు రాచకొండ భార్గవ్, పబ్బు శ్రీకాంత్, తొర్పునూరి రవి గౌడ్,వీరమల్ల సత్తయ్య, మలిగే మల్లేశం, మాచర్ల సంతోష్ కుమార్, తొరుపునూరి లింగస్వమి,బొంగు శ్రీనివాస్ గౌడ్,ఎరసాని సతీష్ యాదవ్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.







## జులై 9 న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను తిప్పికొడదాం.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 11 :

సీఐటీయూ ముఖ్య కార్యకర్తలు సమావేశం శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలోని జీవన్ దివ్య ఫంక్షన్ హాల్ లో అసిఫ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మర్చి 4 లేబర్ కొడ్స్ తీసుకువచ్చిందని, లేబర్ కొడ్స్ అమలు చేయడం అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. పని గంటలు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడి దారులకు దోచిపెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు. లేబర్ కొడ్స్ అమలు కావడం వలన మహిళా కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.కార్మికులు యాజమాన్యలతో చేసే సమిష్టి బేరసరాల హక్కు లేకుండా పోతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి లేబర్ కొడ్స్ అమలు చేయించడానికి ప్రయత్నం చేస్తుందని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 12 గంటలకు పెంచిందని, అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేసే ఒత్తిడికి తలోగ్గకుండా ఉండాలని అన్నారు. జూలై 9 న జరిగే దేశవ్యప్త సమ్మె కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేష్,విద్యుత్ రంగం జిల్లా కార్యదర్శి గుడల రవీంద్ర ప్రసాద్ శంకర్, ప్రభాకర్,లక్మన్,వసంత, శ్రీకాంత్, నరేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కోసంఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంత్‌చారికినివాళులు అర్పించిన తెలంగాణఉద్యమకారులు

మేడిపల్లి మండలం11 జూన్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీకాంత్ చారి తెలంగాణ రాష్ట్ర కోసంఆత్మబలిదానం చేసుకున్న విషయం అందరికి తెలిసిన విషయం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని తునప్రాయంగా ఇచ్చినటువంటి వ్యక్తి ఈరోజు తలుచుకోవడం చాలా గొప్ప విషయం భావిస్తున్నాను. ఈ సందర్భంగా తెలంగాణ కోసం శ్రీకాంత్ చారిని భైరవుని బండ గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు మల్లెపాక శంకర్ ,శేఖర్ తో పాటు తరిగొప్పుల జాక్ కన్వీనర్ ,విద్యావంతుల వేదిక కన్వీనర్ మంచినీళ్ళ శ్రీనివాస్ తో పాటు కలిసి పూలదండతో వారికి నివాళులర్పించడం జరిగినది

## పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు.

నిర్వహించిన ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11:

మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గురు పీఠం ఆలయంలో శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా ఆలయాలలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను, నిర్వహించి హెూమము,అర్చన,అభిషేకాలను, హారతి, అన్న వితరణ కార్యక్రమాలను నిర్వహించిన శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్, ట్రస్ట్ సభ్యులు శ్రీ గురు పీఠం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేసిన ఆలయ ట్రస్ట్ సభ్యులు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

# ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా ఆదర్శంగా నిలవాలి.

పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి. రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి. ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ , ఏడిఏ సంధ్యారాణి, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో వీరారెడ్డి , మండల వ్యవసాయ అధికారులు, ఆయిల్ ఫామ్ సిబ్బంది, రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని ఐఓపె ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది.ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు ఎమ్మెస్ లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. తెలిపారు.ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001 రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున మొత్తంగా రూ.16,800 రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు.శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బానోత్ బోని, భానోత్ రవి 7:30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖ తరపున వారిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా రైతులు అత్యధిక శాతంలో వరి పండిస్తారని, పంట మార్పిడి చేయకుండా వరి పండించడం వల్ల దిగుబడిలో వ్యత్యాసాలు వచ్చి రైతులకు ఆశించిన ఆదాయం ఉండదన్నారు పంట మార్పిడి చేపట్టినట్లయితే భూమి సారవంతమై ఆదాయాలు మెండుగా ఉంటాయన్నారు. రైతులందరూ ఆయిల్ ఫామ్ పై మొగ్గు చూపాలన్నారు . ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు, డ్రిప్ సిస్టం, ఆయిల్ ఫామ్ నిర్వహణకు సబ్సిడీ అందిస్తుందన్నారు. రత్నాపూర్ గ్రామంలో రైతులు 7:30 ఎకరాల ఆయిల్ ఫామ్ గాను 428 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇందుకుగాను 02 లక్షల 90 వేల రూపాయల సబ్సిడీ మూడు సంవత్సరాల్లో మంజూరు అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగు కు ఒక ఎకరాకు లక్షన్నర నికర ఆదాయం చేకూరుతుందన్నారు. ఇదేవిధంగా ఏడెకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే 10 లక్షల ఆదాయం ఆశాజనకంగా చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు పాడు చేసే విధంగా ఏ ఇతర జంతువుల బెడద ఉండదని తెలిపారు. ఇప్పుడు వేసిన ఆయిల్ ఫామ్ పంటను మూడు సంవత్సరాలు జాగ్రత్తగా కాపాడుకుంటే నాలుగో సంవత్సరం నుంచి మంచి గిట్టుబాటు ధర ఆదాయం చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటను జిల్లాలో అధిక మొత్తంలో సాగు చేయాలని, మండల వ్యవసాయ అధికారులు రైతులు దగ్గరకు వెళ్లి ఆయిల్ పంట యొక్క పూర్తి వివరాలను రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తద్వారా రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి అన్నారు.రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోవాలన్నారు మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ %వీణ% వీరా రెడ్డి గారు, మేనేజర్ కృష్ణ రావు మరియు ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల మంత్రణతో పాటు యూనిఫామ్స్ , పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలి

బాలల హక్కుల పరిరక్షణ వేదిక హైదరాబాదు జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణలో సుమారు 60% మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు.వీరిలో మెజారిటీ అల్పాదాయ వర్గాలకు చెందిన కుటుంబాలవారే ప్రైవేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం ఫీజులు విచ్చలవిడిగా పెంచుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి సామాగ్రి అమ్మకుదదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ పాఠశాలలో యూనిఫామ్స్, పుస్తకాలు, డిజిటల్ లర్నింగ్ సామాగ్రి తమ పాఠశాలలో బ్రాండ్ ద్వారా అమ్ముతూ ఈ కుటుంబాలపై తీవ్ర అర్థిక బారం మోపుతున్నారు.ఇది బారత రాజ్యంగంలోని ఆర్టికల్ 21 ఎ ప్రకారం హామీ ఇవ్వబడిన విద్య హక్కును ఉల్లంఘించడమే రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ కమిటీ ఉన్నప్పటికీ దానికి చట్టపరమైన అదికారాలు మరియు అమలు వ్యవస్థ లేకపోవడం నిరుపయోగంగా ఉంది. చట్ట పరమైన నియంత్రణ వ్యవస్థ లెక పోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలల విచ్చలవిడిగా వ్యవహరిస్తూనారు .విద్యావ్యవస్థలు సేవయే ధ్యేయంగా పని చెయ్యాలి. ప్రైవేట్ పాఠశాలలు పన్ను మినహాయింపుతొ పాటు ఇతర ప్రయోజనాలు పొందుతున్నాయి. కాబట్టి ఇవి వ్యాపార సంస్థలుగా వ్యవహరించకుండా నిరోధించాల్సిన అవసరం ఉంది. ట్యూషన్ ఫీజుల నియంత్రణతొ పాటు ప్రైవేట్ పాఠశాలలు తమ బ్రాండెడ్ వస్తువుల అమ్మకాలను నిషేధించి ఫిర్యాదుల పరిష్కారం కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పరచి బలమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి. చట్టాన్ని ఉల్లంఘించన పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలపై చర్యలు చేపట్టి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం అమలు పరిచే దిశగా ప్రభుత్వంచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం రంగా రంగా వైభవంగా తిరందాసు రామలింగం - సుశీల వెంకటేశం - జోష్ణజగన్నాథం - పవిత్ర మహేష్ - రమాదేవి దంపతు కుటుంబ సభ్యులు నిర్వహించినారు.కల్యాణోత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు ఓంకార్ శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులచే నిర్వహించడం జరిగినది.ఈ కళ్యాణోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది ప్రతి సంవత్సరం సుశీల కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు.వారి కుటుంబం స్వామివారి దయవల్ల వారు చేసే వ్యాపారాలలో దినదిన అభివృద్ధి చెందుతూ నలుగురికి సహాయ పడే విధంగా ఉండడం ఆ స్వామివారి ఆశీర్వాదం ఉండడం వల్లనే అది సాధ్య పడుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు తూర్పాటి శంకర్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ ఎలుగుబెల్లి అనిల్ కుమార్ మోపర్తి దేగేశ్వరరావు గుత్తికొండ సుధీర్ కిలారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరదేవాలయఅభివృద్ధికిపాటుపాడుతాను.

రూ: 10, 116 విరాళం చెక్కు ను అందజేసిన... ప్రభు
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్




గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట లోని తమ నివాసంలో బుధవారం రూ : 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల,మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.మడిపల్లి స్వగ్రామంలో జన్మించిన అంబాల ప్రభాకర్ తమ గ్రామ అభివృద్ధి కి ఎంత చేసిన తక్కువనేనని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ మడిపల్లి గ్రామం రుణం తీర్చుకుంటున్నానని అన్నారు.అదే మడిపల్లి గ్రామంలోనీ ప్రజలు, నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయులే, కాకుండా జమ్మికుంట పట్టణంలోని అధికారులు , వ్యాపారులు, రాజకీయ నాయకులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి)చెందిన మెకానిక్ రాంపల్లి మధు దేవాలయాల అభివృద్ధికి రూ: 10,116 విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి...

బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో,నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక):




గద్వాల నియోజకవర్గంలోని ముఖ్యంగా గట్టు,కె.టీ.దొడ్డి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు.నేడు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి బాసు హనుమం తు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగట్టు మండలంలోని మొత్తం 46 పాఠశాలలు మరియు కేటి దొడ్డి మండలంలోని 36 పాఠశాలలు ఉంటే అందులో ఉపాధ్యాయులు మాత్రం గట్టు మండలంలో 176 పోస్టులు శాంక్షన్ అయితే 142, పని చేస్తున్నారని అన్నారు.మరియు కె.టీ.దొడ్డి మండల్లోని 16 ప్రభుత్వ పాఠశాలలకు 107 శాంక్షన్ అయితే 100 ఉపాధ్యాయులు మాత్రమే భర్తీ చేశారని, అని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొత్తం కలిపి ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆతుకూరి రెహమాన్,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,రాజునాయుడు,ఆంజనేయులు,మద్దిలేటి,శ్రీరాములు,ఎండి.మాజ్,సామెలు,వెంకటేష్,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుచేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11:

మెదక్ జిల్లా. శివంపేట మండలం పోతారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా మహేందర్ బుధవారం రోజున లబ్ధిదారులకు అందజేశారు. పుట్ట మధు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ట కుమార్, మన్నె సురేష్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్,రాకేష్,శేఖర్ రెడ్డి, రమేష్ కుమార్,గంగాపురం ఆంజనేయులు,కృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో రమాసహిత సత్యనారాయణ స్వామి కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం లో 10వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు రమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతా పూజలు చేసినారు తధానంతరంరమాసహిత సత్యనారాయణ స్వామి కళ్యాణంకామిశెట్టి చంద్రశేఖర్ - శ్రీదేవి దంపతులు రంగ రంగ వైభవంగా నిర్వహించినారు అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల విప్లవ్ - వాణి చిలుక నాగరాజు నిత్య దంపతులు చేసినారుకల్యాణోత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు ఓంకార్ శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులచే నిర్వహించడం జరిగినది ఈ కళ్యాణోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో కామిశెట్టి చంద్రశేఖర్ - శ్రీదేవి దంపతులు ఆ దేవదేవుడు సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవం చేయడం ఆనందదాయకంఅ స్వామివారి దయవల్ల మన ప్రాంతం మన ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండి కాలానుగుణంగా వర్షాలు సమృద్ధిగా కురువాలని పాడి పంటలు మంచిగా పండాలని కోరుకున్నారు మళ్లీ కరోనా మహమ్మారి విజృంభిస్తుంది ప్రజలందరూ కరోనను తట్టుకునే విధంగా ఇమ్యూనిటీ పవర్ అందించాలని కరోనా అంతం కావాలని ఆ స్వామి వారిని వేడుకుంటున్నాను కామిశెట్టి చంద్రశేఖర్ కుటుంబంపై సత్యనారాయణ స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు వ్యాపారాలలో దినదిన అభివృద్ధి చెందే విధంగా ఆ భగవంతుని కృప ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు తూర్పాటి శంకర్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ తాడూరు పరమేష్ తోర్పునూరి నరసింహా గౌడ్ ఎలుగుబెల్లి అనిల్ కుమార్ మోపర్తి దేగేశ్వరరావు అనుకుంటా సత్యనారాయణ ఉడుగు రమేష్ సోమవరపు సత్తయ్య దాచేపల్లి విజయ్ గుండెబోయిన అంజయ్య యాదవ్ గుత్తికొండ సుధీర్ కిలారి రమణయ్య బొడ్డు రాజేందర్ రెడ్డి జిల్లా చంద్రం కర్నాటి శ్యామ్ గుంటోజు ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సోసైటిల అకౌంట్లలో నగదు జమ చేయాలి.

టీ ఎం కె ఎం కే యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల బుధవారం తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ( టిఎంకెఎంకెఎస్ ) మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం బోడింకి మహేష్ అధ్యక్షతన చార్వాక హాస్పటల్ లొ నిర్వహించినారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేల్లెల బాలకృష్ణ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య కారుల సొసైటీల అకౌంట్లో నగదు చమచేయాలని కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి పి స్కీములు పునరుద్ధరించాలని తద్వారా మత్స్యకారులకు టు వీల్లర్,ఫోర్ విల్లర్ వాహనాలు 90 శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరు చేయాలని, మత్స్యకారులు సహజంగా మరణిస్తే ఇన్సూరెన్స్,ఎక్స్ గ్రేషియో లాంటి స్కీంలు అమలు జరగడం లేదు. ఇన్సూరెన్స్ కంపెనీలు చిన్న చిన్న కారణాలు చెప్పి వచ్చే ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేశియో ఇవ్వడం లేదని ఇలాంటి పద్ధతి సరైనది కాదని ఇలాంటి చర్యల వల్ల పెద మత్స్యకారుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహజంగా మరణించిన 10 లక్షల రూ,,ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేశియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో 10ఎకరాల స్థలం కేటాయించి 10కోట్ల రూ,,అధునాతన చేపల మార్కెట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. . మత్స్యకారుల నాబార్డు, ఎన్సీడీసీ ఎన్ఎఫ్ డి బి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎత్తేసింది. జల వనరులను,రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్స్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారని విమర్శించారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడెంకి చందు జిల్లా కార్యదర్శి, మత్స్యకారనాయకులు గుమ్మల శ్రీనివాస్, పెద్దపల్లి మధునయ్య,బోడెంకి మహేష్,పందిరి రమాదేవి, నేన్నెలా మల్లేశ్వరి, పానేం రాజన్న, గగ్గూరి రాజన్న, జింక బాపు, నాగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని...

-జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 ( ప్రజా గొంతుక ):







జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరు నుపరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జు న్,ఎన్నికల విభాగం సూపరిం టెండెంట్ కరుణాకర్,సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పీఏం జన్ మాన్ , డి.ఏ.జే.జి.యూ.ఏ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఏం జన్ మాన్, డి.ఏ.జే.జి. యూ.ఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఏం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డి.ఏ.జే.జి.యూ.ఏ ( దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్ , రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని , 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పోడు భూముల కింద పట్టాలు జారీ చేసిన లబ్ధిదారులతో కూడా ఆ రోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత ,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అమ్రాబాద్ మండల కార్యవర్గ సమావేశం

మోదీ పాలన విజయాలను వివరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మంగ్య నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బీజేపీ అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎం.కె. ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మంగ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో ప్రసంగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను విశదీకరించారు. 2014 నుంచి 2025 వరకు మోదీ పాలనలో పేదల అభివృద్ధి, దేశాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేయబడ్డాయని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 కిలోల ఉచిత బియ్యం సరఫరా, ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు, మహిళల ఆరోగ్య పరిరక్షణ, వాతావరణ సంరక్షణకు తీసుకున్న చర్యలు ప్రధానమని అన్నారు. అదనంగా, స్వచ్ఛభారత్,బ్యాంక్, స్కిల్ ఇండియా మిషన్, పీఎం విశ్వకర్మ యోజన, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి పథకాలను అమలు చేసి, దేశ అభివృద్ధికి పునాది వేశారు అని ఆయన తెలిపారు. మోదీ పాలనలోని విజయాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించి చైతన్యం కల్పించాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగిడి పాల అనిల్, ప్రధాన కార్యదర్శులు గోలి శివ, కుందేల మహేష్ యాదవ్, ఏలిజాల చంద్రయ్య, నోముల పరమేష్ గౌడ్, సతీష్ కుమార్, నక్క మల్లేష్ యాదవ్, రంగినేని సురేష్, డీజే రాజు, క్రాంతి, నాగరాజు, శంకర్, అభిరామ్, అజయ్, మల్లేష్, భోగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

# బడిబాట జమ్మిచేడు గ్రామంలో..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 11 జూన్ (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిసేడు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో కె.కృష్ణ య్య , ఈదన్న, శివశంకర్ సమక్షంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో వీధి వీధి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అందించే సౌకర్యాలు, విద్యా కార్యక్రమాలను తెలియజేస్తూ.. తల్లిదండ్రులకు దయచేసి అందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది. తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ మా పిల్లలని మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని చేరిపిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ బడిబాట కార్యక్రమంలో టీచర్లు కె.కృష్ణ య్యా, ఈదన్న, శివ శంకర,పాఠశాల హెచ్ఎం. గణేష్ ,మరియు ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి...

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు. రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు, కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని, కావున ఈ వ్యాధి నిరోథక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం, దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును. ఈ వ్యాక్సిన్ వినియోగం పైన మరియు ఇ-విన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహణ...

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్
- జూన్ 16 నుంచి జూన్ 19 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ మూడు క్రీడా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదివే బాల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1- 2016 నుంచి ఆగస్టు 31- 2017 మధ్య జన్మించి ఉండాలని, మండల స్థాయి క్రీడా పోటీలు జూన్ 16 నుంచి 19 తేదీల మధ్య, జిల్లా స్థాయి క్రీడా పోటీలు జూన్ 23 నుంచి 25 మధ్య నిర్వహిస్తామని అన్నారు.జిల్లా స్థాయిలో ఎంపిక అయినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జులై 1 నుంచి జూలై 5 వరకు హకీంపేటలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బోనఫైడ్ (4వ తరగతి), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, పుట్టిన తేదీ, కులం ధ్రువీకరణ పత్రాలతో ఆన్ లైన్ %స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% నందు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి కి మర్యాద పూర్వకంగా కలిసిన...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రివర్యులుగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మక్తల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్యమర్యాద పూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు బహుకరించి సన్మానించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్, వెంకటస్వామి గౌడ్,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్,డి.ఆర్.శ్రీధర్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సద్దనోముపల్లి గోపాల్,జమ్మిచేడు ఆనంద్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు,బాలకృష్ణ నాయుడు,దడవాయి నర్సింహులు,అయ్యప్ప, సిక్కిల మల్దకల్ తదితరులు ఉన్నారు.




# జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలి.

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ,, జిల్లా కేంద్రంలో బాలికల కళాశాల హాస్టల్ సాంక్షన్ అయ్యి 3 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రారంభించడంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా పెద్దపల్లి సుల్తానాబాద్ కేంద్రాలుగా ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ల ను సాధించుకోవడం జరిగింది. అయినప్పటికీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇప్పటికీ కూడా ఎందుకు ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ను ఏర్పాటు చేయలేకపోతున్నారు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు పేద విద్యార్థినిలు నలుమూల ప్రాంతాల నుండి దూర ప్రాంతాల నుండి ప్రయాణించి వచ్చి అనేకమైనటువంటి ఇబ్బందులతో జిల్లా కేంద్రంలో చదువుకుంటున్నటువంటి పరిస్థితి ఉంది. మరి ఈ విద్యార్థినిల యొక్క సమస్య అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎవరికి కూడా కనబడడం లేదా అని వారు మండిపడ్డారు. కాబట్టి ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని ఏర్పాటు చేసేంతవరకు అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా పిలుపునిస్తామని వారు ఈ విధంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తమ్మన వేణి అభిరామ్ నాయకులు సాయి జనార్ధన్, శివ, నాగచైతన్య, దిలీప్, రోషన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు పంపిణీ



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా లోని కృష్ణానది తీరాన బీచుపల్లి ఆంజనేయస్వామి సన్నిధిలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు సహకారంతో భద్రాచల సీతారాముల కల్యాన ముత్యాల తలంబ్రాలు బుధవారం నాడు వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో వందలాది భక్తులకు తలంబ్రాలను ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.... మా గ్రామానికి మొదటి సారిగా భద్రాచల దేవస్థానం నుండి తలంబ్రాలు రావడం మా అదృష్టం అని భక్తులు కోనియాడారు.ఆలయ అర్చకులు మారుతి పాల్గొన్నారు.

# డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్-2లో బీజేపీ కొత్త కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

భారతీయ జనతా పార్టీ డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్-2వకి కొత్త కార్యవర్గాన్ని బుధవారం డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యనర్సిరెడ్డి ప్రకటించారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా ముస్నూరి శివకామేశ్వరి,పి.ప్రభుదాస్, బి.రాజు యాదవ్, తుమ్మల నాగేంద్ర ప్రసాద్ లు నియమితులయ్యారు.ప్రధాన కార్యదర్శులుగా కె. ఉమా శ్రీధర్, సిద్దూరి సంపత్ రావు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా జి. సాయి వికాస్,వి.మురళి దేవ్,గుగులోత్ లలిత, డి. సాయి ప్రసాద్ లను నియమించారు. అదే విధంగా కోశాధికారిగా తుమ్మల నర్సిరెడ్డి పనిచేయనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు తుమ్మల సంధ్యనర్సిరెడ్డి మాట్లాడుతూ, “కొత్త కార్యవర్గం సమష్టిగా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తుంది. పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటాము,” అని పేర్కొన్నారు.



# స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలి.

– జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ఇతర విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల యాజమాన్యులు తమ యొక్క స్కూల్ బస్సులు ఇతర వాహనాల ఫిట్నెస్ (వాహన సామర్థ్య పరీక్ష) రెన్యువల్ చేసుకోవాలని అన్నారు .ప్రతి స్కూల్ బస్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35 కు అనుగుణంగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో అపరాధ రుసుము రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.




# జూన్ 18న జాబ్ మేళా నిర్వహణ.. జిల్లాఉపాధిఅధికారివై.తిరుపతిరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జల్లాలోని నిరుద్యోగ యువకులకు వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 18న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థలో 60 ఈవి సర్వీస్ టెక్నిషియన్, ఆటోమేటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి , ఐటిఐ/ డిప్లమా, డీగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-30 లోపు ఉండాలని, వీరికి వేతనం 12 నుంచి 15 వేల రూపాయల మధ్య ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 18 ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో %=శీశీఎ చీశీ%. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7729992061, 924626743నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# -హలాల్ కి స్వస్తి పలికి ఝట్కా

## పద్ధతిలో అమ్మవారికి కోళ్ల సమర్పణ...

-గద్వాల పట్టణం లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో సుంకులమ్మ దేవాలయం లో అంకురార్పణ...-మద్దతుగా నిలుస్తున్న భక్తులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని ఏరువాక పౌర్ణమి సందర్భంగా గద్వాల పట్టణం లో ఉదయం నుండే ఈదమ్మా, సుంకులమ్మ దేవాలయాలుకు భక్తులు పోట్టేతారు. భక్తులు తమ నైవేద్యలను భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు అందజేస్తున్నారు. ప్రతీ సంవత్సరం అమ్మవార్లకు కోళ్లను భలి ఇచ్చి భక్తులు తమ కోరికలు కోరేవారు. ప్రతీ సంవత్సరం హలాల్ పద్ధతిలో జీవాలను భలి ఇచ్చే పద్ధతి కొనసాగింది. కానీ ఈ సంవత్సరం వినూత్నంగా హిందూ ధార్మిక సంస్థల్లు ఐనా భజరంగ్ దళ్, విశ్వహిందు పరిషద్ ఆధ్వర్యంలో ని కార్యకర్తలు భారత దేశ సంస్కృతీ పద్ధతిలో ఝట్కా పద్ధతిలో జీవాలను భలి ఇచ్చారు. అమ్మవారి వద్ద జీవాలను భలి ఇచ్చే భక్తులకు హిందూ ధార్మిక సంస్థల కార్యకర్తలు పూర్తి సహకరిస్తూ వారికి హలాల్ వద్దు ఝట్కా నే మన సంస్కృతీ అంటూ భక్తులకు వివరించారు. భక్తులు హిందూ ధార్మిక సంస్థలు చేపట్టిన కార్యక్రమానికి విశేషాస్పందన రావడం జరిగింది.



# నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు

ఏ డి ఏ విజయ చంద్ర.,. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలంలోని విత్తన దుకాణాల్ని తనిఖీ చేసిన మధిర ఏ డి ఏ విజయ చంద్ర విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ బిల్ బుక్ ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలి, తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని చెప్పారు. విత్తనాలు కొన్న రైతులందరూ తప్పనిసరిగా బిల్ తీసుకొని వారి వద్ద సీజన్ ముగిసే వరకు ఉంచుకోవాలని చెప్పారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాల కొనుగోలు చేయాలని ఎవరైనా లూస్ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి తెలియజేయమన్నారు బీటీ త్రీ విత్తనాలు వాడక నిషేధించడం జరిగింది అటువంటి విత్తనాలు ఎవరైనా వాడుతున్న అమ్ముతున్న అటువంటి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ఆఫీసర్ సాయి దీక్షిత్ పాల్గొన్నారు.



# మిషన్భగీరథత్రాగునీరు కు అంతరాయం.

-మేనేజ్మెంట్ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన వాటర్ మెన్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల పరిధిలో ఉన్న నీలహల్లి గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది. నిత్యం ఏదో ఒక సమస్యతో నీటి సరఫరా నిలిచిపోతూనే వస్తుంది. గ్రామానికి సరిపడ నీరు సరిపోవటం లేదని వాటర్ మెన్ మిషన్ భగీరథ మేనేజ్మెంట్కు తెలిపినప్పటికీ వారు పట్టించుకోవటం లేదని వాటర్ మెన్ ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం గ్రామంలోని ప్రజలు బోరు బావుల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై ఉన్నత అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన గ్రామ ప్రజలు కోరారు.

# బిజెపి మండల సంకల్ప సభ సమావేశం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మెదక్ జిల్లా శివంపేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కౌన్సిల్ మెంబర్ కొండల్ఖ్ రావు, మరియు మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ,మండల ఇంచార్జ్ పిట్ల మహేష్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలు, ఆర్టికల్ 370,కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం, కరోనా వంటి క్లిష్ట సందర్భాలలో సైతం మోదీ గారి నాయకత్వం గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది.అనీ దానికి అనుగుణంగా మండలం లోని ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది.గౌరవ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి గారిని అభినందనలు తెలుపుతుంది అని అన్నారు.అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు.ఇదే విదంగా రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో కుకునూర్పల్లి మండలం లో బిజెపి పార్టీ అద్భుతమైన విజయాలు సాధిస్తుంది అని కార్యకర్తలు, నాయకులు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధం గా ఉండాలి అని ప్రజా సమస్యలపై ఎప్పుడు కొట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాశ ఆంజనేయులు చారి,గోప్యా నాయక్,నారాయణ గారి వినోద్ కుమార్,బాస్కర్,సుధాకర్, కుమార్,గౌడిగూడెం ప్రభు, క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ మంత్రి వర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం అత్యంత ఆందోళనకరం

ముస్లిం ఐక్య సంఘం (యం ఏ ఎస్)
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేకుండా వదిలేసిన ప్రభుత్వం తీరు ముస్లిం సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఇది న్యాయం, సమానత్వానికి విరుద్ధంగా జరిగిన ఘటనగా ముస్లిం ఐక్య సంఘం (ఎం ఏ ఎస్) భావిస్తున్నది. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పాలనా భాగస్వామ్యాన్ని గౌరవించకుండా, ఉద్దేశపూర్వకంగా విస్మరించిన విధానం ప్రజాస్వామ్య ఆవిష్కరణలకు విరుద్ధమని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలంగాణ ఉద్యమంలోను, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణంలోను ముస్లింలు చేసిన త్యాగాలను, విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయంలో కాంగ్రెస్ నాయకత్వం ముస్లింలను మంత్రివర్గం నుండి పూర్తిగా పక్కనపెట్టడం బాధాకరమైన పరిణామం. ఇది కేవలం రాజకీయం మాత్రమే కాదు ఇది ముస్లిం సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య.ముస్లిం ఐక్య సంఘం (ఎం ఏ ఎస్) డిమాండ్ తక్షణమే అర్హత కలిగిన ముస్లిం నాయకుడికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి.ముస్లిం ఓటర్ల విశ్వాసాన్ని నిలబెట్టేలా, ప్రజాస్వామ్య నైతికతకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలి.రాజకీయ హక్కుల్లో సమానత్వాన్ని పాటించడమే నిజమైన కలిసికట్టుగా పాలించే ప్రభుత్వ లక్షణమని గుర్తించాలి.ముస్లింలు సుదీర్ఘ కాలంగా శాంతియుతంగా రాజకీయంగా సామాజికంగా సమాన హక్కుల కోసం పోరాడుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని గౌరవించాలన్నదే మా విజ్ఞప్తి కాదు %-% ప్రభుత్వ బాధ్యతప్రభుత్వం ఈ అంశాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకొని సత్వర నిర్ణయం తీసుకోకపోతే ముస్లిం సమాజం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధంగా ఉంటామని మేము హెచ్చరిస్తున్నాము.





# భూభారతి (ఆర్. వో. ఆర్ )చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయి

మెదక్ ఆర్డిఓ రమాదేవి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధిజూన్ 11)

బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు మెదక్ ఆర్డీవో రమాదేవి మెదక్ మండలం ముక్త భూపతిపురం గ్రామంలో ను సందర్శించి రెవిన్యూ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ రైతులు దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు.దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు.రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు.దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు.ఈ సదస్సులో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.



వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండి రైతన్న సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల నియోజకవర్గం ప్రజలకు, రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన గద్వాల జాతీయ వ్యవసాయమార్కెట్ చైర్మన్

కె.నల్ల హనుమంతు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):

# క్రీడా పాఠశాకుగిరిజనవిద్యార్థుల ఎంపిక

జిల్లా నుండి ఎంపికైన (09) మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు. చదువుతో పాటు కఠోర శిక్షణ పొంది వాటర్ స్పోర్ట్స్ నందు జాతీయ స్థాయిలో బహుమతులు గెలుపొందాలి.జిల్లా అదనపు కలెక్టర్ యమ్.సుదీర్.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ 2025-26 విద్య సంవత్సరానికి సంబందించి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా పాఠశాలలో బోయినపల్లి,హైదరాబాదు నందు కాయకింగ్,కేనోయింగ్,ఫెన్సింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు అడ్మిషన్లు కొరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పరిక్షలలో వికారాబాద్ జిల్లా నుండి ఎంపికైన (09) మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ యమ్.సుదీర్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కటోర శిక్షణ పొంది వాటర్ స్పోర్ట్స్ నందు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రాఖ్యతలు సంపాదించి బహుమతులు గెలుపొందాలని కోరారు.ఈ కార్యక్రమములో వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి,వాటర్ స్పోర్ట్స్ ఇన్చార్జి కుల్కచర్ల రాజేందర్,బండవేలికి చర్ల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు అరవింద్,కుల్కచర్ల రాజు మరియు విద్యార్థులు,వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

# విద్యార్థి నాయకున్ని సన్మానించిన సోషలిస్టు రిపబ్లికం అసోసియన్

## అధ్యక్షులు మోతే రాజలింగు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ బుధవారం జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పట్టానికి చెందిన పూరెళ్ల నితీష్ కుమార్ నియామకమైన సందర్భంగా సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆయనను బుధవారం ఘనంగా సన్మానించింది. అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి, పుస్తకాన్ని అందించి అభినందించారు.గతంలో పి డి ఎస్ యూలో జిల్లా కోశాధికారిగా, టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్ గా,ఎన్సిపి పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆయనకు సూచించారు.అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె, సభ్యులు ఎం.డి పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్లుల అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడంలో జిల్లా పోలీసుల ముందంజ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.ఈరోజు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు.సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/-రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని,అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు.ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని,లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి,ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు.ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి,అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు.ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లుకుభూమి పూజ

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే టీ.డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల కులకచర్ల అంగడి బజార్ లో కడుమూరి లలిత,పిట్ల అమృత ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటికల నెరవేరాలి అంటే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్,జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం,డైరెక్టర్ నాగని ఎల్లయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, రాములు,కొడయ్య,ఊరడి వెంకటయ్య,మోరా వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య,భాను తదితరులు పాల్గొన్నారు.

# కిష్ రెడ్డి పేటలో అక్రమ నిర్మాణాల అడ్డ అక్రమ నిర్మాణదారులకు అన్ని తమే వివరిస్తున్న ప్లానింగ్ సిబ్బంది కొనసాగుతున్న ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 11

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్రెడ్డిపేట్ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది ఫస్ట్ సెకండ్ లేదా 3కి పర్మిషన్ తీసుకున్నారు నిర్మాణం 4 5 అంతస్తులు దాటుతుంది ఇచ్చే పర్మిషన్కు కంటే కట్టడానికి ఎక్కడ సంబంధం ఉండదు అయినా ఇబ్బడి ముబ్బడిగా బోనాల సలాల భవనాలు వేలుస్తూనే ఉంటాయి ఇంత జరుగుతున్న అధికారులు చొద్యం చూస్తారే తప్ప అక్రమ నిర్మాణాలపై సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోరు ఇదిగో ఇదిగో అంటూ మాటలు చెబుతున్న వాస్తవంలో మాత్రం ఎక్కడ పనిచేస్తున్న డాక్యుమెంట్స్ కనరావు అధికారులు చూపిన అవేమీ పట్టించుకోరు తమ పరిధిలో ఏమి జరిగినా ఉలుకు పలుకు ఉండదు కిందిస్థాయి అధికారుల నుండి మొదలు ఉన్నత స్థాయి ఆఫీసర్ వరకు ఇదే తంతు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనితీరుపై రోజుకు ఆరోపణ వస్తున్న పూటకో పత్రికలో వార్తలు విలువ బోతున్న సోవాట్ వి డోంట్ కేర్ అంటారే తప్ప ఇక్కడ ఇలాంటి చర్యలు తీసుకోరు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



# ' టిఆర్పిఎస్ ' కొప్పుల గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 11 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పిఎస్) మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ ఆధ్వర్యంలో కొప్పుల గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు గ్రామ అధ్యక్షుడి గా పసునూటి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా గుండ రవి కార్యదర్శిగా దాసరి రమేష్ డైరెక్టర్లుగా గుండె ప్రవీణ్, స్వర్గం ఆగయ్య, వల్లాల శీను, దిండిగాల బిక్షపతి సామలం మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మధుసూదన్ తెలిపారు.

# మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం యం.సి.హెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్ ఆధ్వర్యంలో పుసుగుప్ప లో ఆరోగ్య శిభిరం నిర్వహించటం జరిగినది.అనంతరం పుసుగుప్ప అంగన్వాడీ సెంటర్ లో జరుగుతున్న ఇమ్యూనిజేషన్ సెంటర్ ను సందర్శించి తగు సూచనలు చేయటం జరిగినది.ఈ నెల డెలివరీ డేట్ ఉన్న గర్భిణీ స్త్రీ నీ సందర్శించి గవర్నమెంట్ లో సాధారణ డెలివరీ వలన వచ్చే ఉపయోగాలు వివరించి తగిన సలహాలు ఇవ్వటం జరిగినది.అనంతరం ప్రతి ఇంటిని సందర్శించి ఫ్రైడే డ్రై డే ప్రాముఖ్యతను వివరించటం జరిగినది.ప్రజలు దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగర్తలు తీసుకోవాలని తెలియ జేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్,యం.సి.హెచ్ స్టాఫ్ నర్స్ దీక్షిత హెల్త్అసిస్టెంట్ నరసింహారావు,అన సూర్య,ఆశ కార్యకర్త లావణ్య,తిరుపతమ్మ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహా దత్త సేన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మంగపేట // ప్రజా గొంతుక // మంగపేట మండలం



మల్లూరు కేంద్రంగా స్థాపించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నీలాద్రి పేట గ్రామ నివాసి పశువుల కాపరి గాందేర్ల నాగేష్ ఇటీవలే అనారోగ్య కారణంతో నిరుపేద కుటుంబీకుడు మరణించిండని తెలియగానే వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందించడం జరిగింది. భరోసాగా నిలుస్తుంది మానవతా విలువలతో ములుగు పరిసర ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎన్నో కుటుంబాలను పలు విధాలుగా ఆదుకోవడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతల కంటి ఈశ్వర్ చందు నూతల కంటి గౌరీ శేంకర్ పూసల నరసింహారావు చెన్నూరు సాంబయ్య గాంధర్ల నరసింహారావు జాడి రవి జాడి మహేష్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న శివకుమార్

హైదరాబాద్ ఆటో డ్రైవర్లకు దేవుడిలా మారిన వడ్డె శివకుమార్.




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల గ్రామానికి చెందిన వడ్డే శివప్రకాష్ హైదరాబాద్ లో ఆటో డ్రైవర్లకు దేవుడిలా మారారు.వారికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తూ అండగా నిలుస్తున్నారు.నిన్న గాంధీ ఆసుపత్రిలో ఒక ఆటో డ్రైవర్ బంధువుకు ఆరోగ్య సమస్యలు తలెత్తగా,శివప్రకాష్ వెంటనే స్పందించి రవి,శ్రీను,శ్రీకాంత్, శ్రీనివాస్,మహేష్ లతో కలిసి ఓ-పాజిటివ్ రక్తాన్ని అందించారు. ఆ అబ్బాయిని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం నా బాధ్యత.ఆటో డ్రైవర్లు నా కుటుంబ సభ్యులు.వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను' అని అన్నారు.శివప్రకాష్ సేవలను పలువురు ప్రశంసించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం.

అంగన్వాడి పిల్లలకు పోషకాహారం అందించేందుకే ఎగ్ బిర్యాని.ప్రతి బుధవారం అంగన్వాడి సెంటర్ లో ఎగ్ బిర్యానీ వంటకం. శివంపేట అంగన్వాడి కేంద్రంలలో ప్రారంభం శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 11:





మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి పిల్లలకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంలో భాగంగా ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ వండి పెట్టే పథకం ప్రభుత్వం ప్రారంభించిందని మండల స్థానిక సూపర్వైజర్ సంతోష తెలిపారు .మరియు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో నూతనంగా వచ్చే అంగన్వాడి పిల్లల కోసం ర్యాలీ నిర్వహించి అనంతరం గృహ సందర్శన చేసి ప్రతి పిల్లవాని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తెలిపారు.బుధవారం మండలంలోని శివంపేట్ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ నూతనంగా ప్రారంభించిన అంగన్వాడి కేంద్రాల్లో ఎగ్ బిర్యాని పథకాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్స్, పుస్తకాలు, ఆట వస్తువులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. దీంతోపాటు పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎగ్ బిర్యానీ ప్రారంభించిందిన, ప్రతి బుధవారం పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పిల్లలకు పోషకాహారంతో పాటు సృజనాత్మకతను వెలికి తీస్తూ ఆటపాటలతో విద్య నేర్పిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోశివంపేట్ అంగన్వాడీ టీచర్.. పిల్లలు, తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ నెలలో ప్రారంభిస్తారా లేదా!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ నెలలో ప్రారంభిస్తారా లేదా అని బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ప్రభుత్వాని ప్రశ్నించారు.గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఏర్పాటు చేసిన పాఠశాల ఎప్పుడు ప్రారంభిస్తారు ఏప్రిల్ నెలలో నే పూర్తి చేయడం జరిగింది అని చెప్పారు కోట్ల రూపాయలు ఖర్చు చేసిన పాఠశాల ప్రారంభానికి నోచుకోకపోవడం విద్యార్థుల దురదృష్టమా ప్రభుత్వాం యొక్క నిర్లక్ష్యమా ఏది ఏమైనా ఇక్కడ విద్యార్థులు నష్ట పోతున్నారు ఈ పాఠశాల పక్కన కోటి రూపాయల ఖర్చుతో గ్రంధాలయం నిర్మించారు మంత్రి గారు ప్రారంభించడం కూడా జరిగింది అక్కడ గ్రంధాలయంలో పుస్తకాలు చదివే విద్యార్థులు కానీ ఇతరుల కానీ లేక వెల వెల పోతుంది ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రారంభ జరిగితే ఆ విద్యార్థులతో గ్రంధాలయం కూడా కళ కళ లాడుంది కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కోరుతున్నాను.లేదా చర్ల మండలంలో అనే భవనాలు కట్టి ప్రారంభానికి నోచుకోకపోవడం వలన వాటిలో జంతువులకు కొంతమంది ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ పాఠశాలకు ఆ పరిస్థితి రాకుండా చూడాలని కోరుతున్నాను.

# విద్యుత్ అంతరాయానికిగృహ, వాణిజ్య,విద్యుత్వినియోగదారులు సహకరించగలరు......

ఏఈ ...యం ధనరాజ్ కుమార్
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:11



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం 12.06.2025న132 కే వి సబ్ స్టేషన్ నుండి వచ్చే హాలియా 33 కే వి లైన్ మెయింటెనెన్స్ వర్క్ ఉన్నందున ఉదయం 8గంటలనుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలదు కావున హాలియా, అనుముల అనుముల వారి గూడెంఈశ్వర్ నగర్,కొత్తపల్లి,నాయుడుపాలెం ఇబ్రహీంపేట గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలదు ఇట్టి అంతరాయానికి గృహ వాణిజ్య విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరని మనవి

# పత్రిక స్వేచ్ఛను హరించడం అప్రజాస్వామికం

ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదరి గోవింద్ నాయక్
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



ఏపీ లో జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తుంది ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావ్ అప్రజాశ్వమికం అని అన్నారు భారత్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 మౌలిక హక్కులకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం జరుగుతుంది కూటమి ప్రభుత్వం ఎడాది పాలనలో జరిగిన అవినీతి, మోసాలను వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకే ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేకంగా పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నది ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అని అన్నారు.



# అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి...

వారికీ దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామేయర్ గారికి స్వాగతం పలికారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ క్షేత్రంలో ప్రభుత్వ సలహాదారు అనంతరం వారితో కలిసి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్,వీరి వెంట జిల్లా కలెక్టర్ మరియు దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డిమరియు దేవాలయం కమిటీ సభ్యులు ,ప్రభుత్వ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

ఈ విద్యా సంవత్సరం 230 రోజుల పనిదినాలు ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు అమలు చేయాలి డీఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. నేడు నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు.ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని డీఈవో తెలిపారు.నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలుగా రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేశారని, పని దినాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగుతాయని, ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28లోగా పూర్తి చేసి , పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని డిఇఓ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

తహసీల్దార్ మనోహర్,డీసీసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేసిన ఈ భూభారతి చట్టం ద్వారా ధరణి స్థానంలో భూభారతి చట్టం ఏప్రిల్ 14వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడం జరిగిందని స్థానిక తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, డీసీసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి అన్నారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశాలు.భూభారతి చట్టం ద్వారా పకడ్బందీగా భూహక్కుల సవరణకు కూడా అవకాశం కల్పిస్తుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే నిర్వహిస్తారని అన్నారు.భూమి హద్దుల విషయంలో ఎలాంటి విభేదాలు రాకుండా ఉంటాయని తెలిపారు.పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం చూపేందుకు ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పిస్తుందని సూచించారు.అదేవిధంగా వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్ చేసే ముందు నిర్ణీతకాలంలో విచారణ ఉంటుంద అన్నారు.కుటుంబ సభ్యుల అంగీకార పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలందరు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కరించుకోవాడానికి అవకాశం ఉంది కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,కృష్ణా రెడ్డి,గిరిదావరి,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆనందం,డైరెక్టర్ నాగని ఎల్లయ్య,మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

# కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎర్ర నవీన్ కుమార్

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటిక్ చైర్మన్ శివసేన రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్ష పదవి. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమిస్తూ.. నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఐఎన్ టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడకుల శివ, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యగరి శ్రీధర్ మహేశ్వర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు, దబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మాణిక్యమగుడా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వడ్డే మోని దావీద్, ఎర్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను నమ్మి సోషల్ మీడియా మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి మరియు దేప భాస్కర్ రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలియజేయడం జరిగింది



# చేనేత పరిశ్రమను ప్రభుత్వం పరిరక్షించాలి

సంక్షోభంలో చేనేత పరిశ్రమ చేనేత రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

గుర్రం నర్సింహా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని అభివృద్ధి చేసెందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమను పరిరక్షించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత ఎంతో ప్రధాన్యత కలిగిన చేనేత పరిశ్రమ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. చేనేత కార్మికులు నేసిన బట్టలు కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫి రెండు లక్షలకు పెంచి అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి, కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,గోశిక కర్ణాకర్, కందగట్ల గణేష్,చెన్న రాజేష్, వనం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన

రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శంకుస్థాపనలు

ప్రజా గొంతుక /రాజేంద్రనగర్:

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి మున్సిపాలిటీలోను, ప్రతి డివిజన్‌లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు.బుధవారం ఆయన బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ 2, 3, 5, 6, 7, 13, 14లో రూ.7.30 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్‌టి కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్ ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... "ప్రజా సంక్షేమమే మా లక్ష్యం. మౌలిక వసతులు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాం. నాణ్యతతో, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించాం. రాజేంద్రనగర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మహమ్మద్ ముజీబ్, గంగినేని నాగేశ్వరరావు, మామిళ్ల రమేష్, పటేల్ భరత్, మోతుకూరి సందీప్ రెడ్డి, కాశీం, శేఖర్, రఘు, షబ్బీర్, వినోద్, రాకేష్, సాయి బాబులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలి.

అని తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి గురువారం రోజున భూభారతి సదస్సు కార్యక్రమానికి విచ్చేస్తున్నటువంటి అధికారులకు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి భూభారతి సదస్సును పిల్లుట్ల గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పెద్దలు భూ సమస్యలు ఏవైనా ఉంటే మీ యొక్క అప్లికేషన్ ద్వారా రాసి ఇచ్చి వచ్చినటువంటి ఆఫీసర్లకు మీ సమస్యను చెప్పి ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్నా కానీ మీ యొక్క సమస్యలను సద్వినియోగం చేసుకోగలరని పిల్లుట్ల గ్రామ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ తెలియజేయడం జరిగింది.



# మనపాడు అమ్మ మాట అంగన్వాడి బాట

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం మనపాడు మండలం అంగన్వాడి రెండో సెంటర్ మన పాడు గ్రామంలో 1,2,3456 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగనవాడి టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్ లక్ష్మీదేవి హాజరయ్యారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,,, మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు.గోడలపై రంగురంగుల అందమైన చిత్రాలు ఆకట్టుకునే ఆట బొమ్మలతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్లేస్కూళ్లను తలపిస్తున్నాయి. చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు ఆటాపాటలతో చదువు కూడా అందుతున్నది. ప్రైవేటు, కార్పొరేట్ ప్లేస్కూళ్లలో నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సమకూర్చుతున్నది. దీంతో చిన్నారులు ఆడుతూపాడుతూ చదువుకుంటున్నారు గ్రామ ప్రజలు టీచర్లకు సహకరించి ప్రతి ఒక్కరు మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ లోకి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుమిత్ర చిన్నమ్మ జయమ్మ శ్రీలత కృష్ణవేణి విమల తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ నూతన మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల అంబేద్కర్ సంఘాల నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో భాగంగా దర్మపురి ఎమ్మెల్యే,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి లను కేబినెట్ మంత్రులు గా నియామించడాన్ని స్వాగతిస్తు కోరుట్ల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించిదని ఇక రాజ్యాంగం ప్రకారం అందవల్సిన ఫలాలు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం దళితులలోని అన్ని వర్గాలకు ఫలాలు అందేలా నూతన మంత్రులు కృషి చేయాలని కోరారు. అనంతరం జగిత్యాలకు రాష్ట్ర నూతన మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సారి రావడంతో నిర్వహించనున్న సన్మాన సభకు బయలుదేరారు. సీనియర్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల నర్సయ్య, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, నాయకులు వుయ్యాల శోభన్, పొట్ట దేవదాస్, చంద్రబాబు, ఎస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ పాఠశాలలకు కస్తూరి సేవలు అభినందనీయం..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్



అంగన్వాడీ పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ సేవలు అందిచడం అభినందనియమని కొండమల్లేపల్లి ఐసీడీయస్ సీడీపీఓ ఖతీజ అన్నారు బుధవారం మండలంలోని కొప్పోలు అంగన్వాడీ పాఠశాల కు కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ చరణ్ జన్మదిన సందర్భంగా విద్యార్థుల కు ఆటవస్తువులు, యూనిఫామ్, స్టవ్ కుక్కర్ లు కుర్చీలు ఆయన చేతుల మీదుగా పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో కొండమల్లేపల్లి ఐసీడీయస్ ఏసీడీపీఓ సరళ,సూపర్ వైజర్ సువర్ణ, టీచర్లు వల్కి యాదమ్మ, ఐతరాజు వరలక్ష్మి, సిబ్బంది అంతటి సరిత, బోయపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోద మల్లికార్జున్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు.ఈ యొక్క కమిటీలో మునుగోడ నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన, పెద్దలకు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త కు ధన్యవాదాలు తెలుపుతూ, గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు మాస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక,సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను (కుల వృత్తులు చేసుకునే) వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం, ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చిన్నారుల సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం.

## అంగన్వాడి టీచర్లు ఉమాదేవి, సుజాత.

ఆరోగ్య విద్యకు పునాది అంగన్వాడే .. 'అమ్మ మాట... అంగన్వాడి బాట కార్యక్రమం చైతన్యానికే ప్రతీక
ప్రజా గొంతుక, షాద్ నగర్ ప్రతినిధి:%–




%చిన్నారుల కోసం నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోషకాహారం అందిస్తామని అంగన్వాడి కార్యకర్త ఉమాదేవి సుజాత అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో అడ్మిషన్ శాతం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని వెలి జర్ల అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఉమాదేవి, సుజాత మాట్లాడుతూ ....మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి పాఠశాలల్లో చేరడం వల్ల మానసిక, శారీరక ఎదుగుదల చక్కగా జరుగుతుంది. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే బాల్యంలోనే మంచి పునాది వేయాల్సి ఉంటుంది. అందుకే ప్రతి తల్లిదండ్రుడూ పిల్లలను సమయానికి అంగన్వాడి కేంద్రంలో చేర్చాలని తెలిపారు.అంగన్వాడిలో విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. పిల్లలు ఆనందంగా, ఉల్లాసంగా ఉండేలా అంగన్వాడి వాతావరణం ఉండటం తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. "అమ్మ మాట... అంగన్వాడి బాట..." అంటూ గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.అంగన్వాడి కేంద్రాల పట్ల నమ్మకం పెంచేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై తమ మద్దతు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 11 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పిల్లల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లోనే విద్య బోధన ఉంటుందని ఉచిత పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్ బుక్స్, మరియు యూనిఫార్మ్స్ అందజేస్తారని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కూడా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం లోనే బోధించే ఉత్తమ అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు 2025 సంవత్సరంలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించారని గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి అధిక ఫీజులు కడుతూ తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నతమైన విలువలతో కూడిన ఉచిత విద్యను పిల్లలకు అందించేలా ప్రోత్సహిస్తామని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని క్రమశిక్షణ అనుభవం కలిగిన ఉపాధ్యాయులు మన గ్రామంలోని పాఠశాలలో ఉన్నారని కావున తల్లిదండ్రులు ఆలోచించి ప్రైవేట్ పాఠశాలలకు చేర్పించకుండా మన గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మాకు సహకరించాలని ఉపాధ్యాయురాలు అంజని తెలిపారు.



# పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం రోజున కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు ,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం కాబట్టి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ. శ్రీనివాస్,నల్ల భూమయ్య, సి . ఎచ్ కృష్ణ మోహన్ రావు,ఆర్.పి శ్రావణ్ ,సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్

బిఆర్ఎస్ అంటేనే బంధీపోటు రాష్ట్ర సమితి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు
ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి జూన్ 11)






కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు.జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా మెదక్ లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాల ముందు నిరసన తెలిపారు. సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఎన్డియే సర్కార్ ఘోరంగా విఫలం అయిందన్నారు.భారత రాజ్యాంగాన్నే మార్చే కుట్ర కేంద్రంలోని మోడీ సర్కార్ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది కేసీఆర్ అని, దానిని సరిచేసుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.కాంగ్రెస్ వి 420 హామీలని కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,కెసిఆర్ ఫ్యామిలీయే 420ఫ్యామిలీ ని ఘాటుగా విమర్శించారు. లిక్కర్ కేసులో జైలుకెళ్ళింది ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటేనే బందీ పోట్ల రాష్ట్ర సమితి అని సునీత రావు ఏద్దేవా చేశారు. పదేండ్ల లో బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్నదంతా కక్కిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు.సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని, ఇందుకు నిదర్శనం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం, పిసిసి పదవులే నిదర్శనమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు. రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.గడప గడప కు ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళా కాంగ్రెస్ కార్యకర్త కృషిచేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిసి సన్నబియ్యం అమలు తీరును తెలుసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికాల అనుసూర్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, అరుణ, కమల, మెదక్ జిల్లా మహిళా జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పడిగే స్వరూప, స్వప్న, అయితార%శీ% మల్లేశ్వరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానం చేశారూ. ఈ సందర్భంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతు..యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాఅధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల ఏసు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్తారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్, ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, ముక్కెర్ల రాజు యాదవ్, యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్, చినుకని శివప్రసాద్ యాదవ్, చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా భద్రాచలం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగితెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగితెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు స్వప్న,రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే –ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన.

హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డికి,డి ఈ ఓ సుశీందర్ రావకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు,ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.



12

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం 12 జూన్ 2025



# మహేశ్వరం డిపోని సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధాపరిమిల

నూతనంగా నియమితులైన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవిలత ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు రీజినల్ డిప్యూటీ మేనేజర్ మాధవి లతలను నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి రీజినల్ మేనేజర్ మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కి మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీసుధాతో పాటు టీఎంయూ నాయకులు శంకర్ నాయక్, అక్తార్ పాషా, జితేందర్, కృష్ణ గౌడ్, రమేష్ రూప్ సింగ్, ప్రసాద్, శీను, శ్రీశైలం, ఎంఎస్ రెడ్డి కుమార్, సన్మానించడం జరిగింది

# విచారణ పేరుతోవేధిస్తేతెలంగాణప్రజలు ఊరుకోరు

కాళేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు? బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీ ఆర్ఎస్ శ్రేణులు ఆందోళన అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు



షాద్ నగర్ /జూన్ 11(ప్రజా గొంతుక )విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని, తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు. మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్ష కోట్ల స్కామ్ జరిగిందని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని, రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు. లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు. అధినేత కేసిఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# బిజ్వారంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి...

-వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు...-గ్రామాల్లో ఎద్దుల ఊరేగింపు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం రైతులు ఉత్సాహంగా ఘనంగా ఏరువాక పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించారు. పశువులకు స్నానాలు చేయించి, పోటాపోటిగా ముస్తాబ్ చేశారు. ఎద్దులకు కారింగులు, కోడిగుడ్లు గొట్టంతో తాపించారు. భక్షాలను ఎద్దులకు తినిపించి బసవేశ్వరుడి స్వరూపమైన కాడెద్దులకు పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు వైయస్సార్ చౌరస్తా, బొడ్రాయి, నుంచి ఆంజనేయస్వామి ఆలయ వరకు పురవీధుల గుండా ఊరేగించి ఏరువాక తాడును తెంచారు.



# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదర్శన

ప్రతి పౌర్ణమి నాడు పాంబండ పుణ్యక్షేత్రాన్ని భక్తులు దర్శించుకుంటే వారు చేసిన పాపాలు,కర్మలు తొలగిపోయి పుణ్యాలు పొందుతారు.దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిల పర్వతంగా పిలవబడిన పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి సన్ని సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పుణ్యక్షేత్రం చుట్టూ గిరి ప్రదర్శన చేయడం అభినందనీయమని అన్నారు.ఈ గిరి ప్రదర్శన హిందూ జాగృతి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ గిరి ప్రదర్శనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిసారి తగు జాగ్రత్తలు పాటిస్తున్నామని తెలిపారు.ప్రతి పౌర్ణమి నాడు పాంబండ పుణ్యక్షేత్రాన్ని భక్తులు దర్శించుకుంటే వారు చేసిన పాపాలు,కర్మలు తొలగిపోయి పుణ్యాలు పొందుతారని భక్తుల యొక్క విశ్వాసమని అన్నారు.



# కిచ్చెన్నకు యాదవ సంఘాల సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



నాదర్ గుల్ శ్రీ లింగస్వామి గుట్ట ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి యాదవ సంఘాల నాయకులు మెమోంటోను అందజేశారు.లింగమయ్య గుట్టపై వెలిసిన శ్రీ లింగస్వామి కల్యాణ మహోత్సవానికి సహకారంతో పాటు అధికార యంత్రాంగం సహకరించేలా కేఎల్ఆర్ మాట్లాడి యాదవ సంఘం నిర్వహించిన బోనాలు, కల్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందించారని నాదర్ గుల్ యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన

రాజకీయ కుట్రలో భాగమే కెసిఆర్ పై విచారణ షాద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ప్రాజెక్టులపై సర్కారుకు సోయిలేదు మా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఎప్పుడో బాగుపడేది యువనేత వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి రియల్ ఎస్టేట్ మాఫియా అంతటా పాలన సాగిస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిఆర్ఎస్ యువనాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కుట్రలో భాగంగానే కాళేశ్వరం విచారణ చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన జాతిపిత కెసిఆర్ ను విచారణకు తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తెచ్చినందుక లేక ఇన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకువచ్చినందుకు కెసిఆర్ ను విచారణ పేరిట వేధించడం అని ప్రశ్నించారు. మా పాలమూరు ఉమ్మడి జిల్లాలో లేబర్ ఎక్కడో ముంబాయి ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనులు చేసుకునేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీహార్ జార?ండ్ ఉత్తరప్రదేశ్ ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది లేబర్లు ఇప్పుడు తెలంగాణలో పనులు చేసుకుంటున్నారని ఇదంతా కెసిఆర్ పుణ్యం కాదా అని ప్రశ్నించారు. అలాంటి మహోన్నత వ్యక్తిని విచారణల పేరిట ఇలా పిలిపించడం ఎంతో బాధాకరమని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం నడిచినన్ని రోజులే అభివృద్ధి పథకాలు, పాలమూరు ప్రాజెక్టు పనులు జరిగాయని ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో ఇక పనులు సాగలేదని యంత్రాలు కూడా తుప్పు పట్టి పోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన కొనసాగుతుందని పాలమూరు ప్రాజెక్టు పనులు రేవంత్ రెడ్డి చేపట్టినట్టయితే తమ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు జరిగి ఉండేదని అన్నారు. సాగునీటి వనరుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేయడం లేదని వీటిని వదిలేసి లకచర్ల భూములు లాక్కోవడం, అక్రమంగా విత్తనాల కంపెనీల కోసం ప్రభుత్వం కృషి చేయడం లాంటి సంఘటనలు రాష్ట్రంలో ప్రజలను ఆందోళన గురిచేస్తున్నాయని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులే కాదు మామూలు ప్రజలు కూడా బతకలేని పరిస్థితికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంతమంది రేవంత్ రెడ్డిలు వచ్చిన కెసిఆర్ ను ఏమి చేయలేరని రవీందర్ యాదవ్ హెచ్చరించారు..

# రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెళ్ళు విరువాలి రైతుల అందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నల్లగాషా హరీష్ యాదవ్

**ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్**




విస్తారమైన వర్షాలతో ప్రాజెక్టులు చెరువులు నిండి రైతన్నల భూముల్లో సమృద్ధిగా పంటలు పండి వారు సంతోషంగా ఉండి అన్నదాతల ఇంట పండుగ వాతావరణం నెలకొనాలని రైతన్నలందరికీ ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాతలకు రైతు సోదరులకు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగాష హరీష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు రైతు పదివేళ్ళు మట్టిలోకి పోతేనే మన 5వేళ్ళు నోటిలోకి పోతున్నాయిఅని రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని హరీష్ యాదవ్ పేర్కొన్నారు రైతులకు పెట్టుబడి వ్యయం పెరిగిపోతున్న నేపథ్యంలో రైతులకు ఇప్పుడున్న గిట్టుబాటు ధరను అన్ని పంటలకు మరింత పెంచాలని ఎరువులకు క్రిమిసంహారక మందులకు యంత్ర పరికరాలకు విరివిగా సబ్సిడీలు సకాలంలో అందించాలని 50 ఏళ్లు నిండిన రైతన్నలకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రైతు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు అందించే ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించే వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని రైతులకు 25 లక్షల వైద్య ఆరోగ్య బీమా ఏర్పాటు చేయాలని పంటలు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు 15000 రూపాయల చొప్పున 10 ఎకరాల వరకు కట్ ఆఫ్ గా నిర్ణయించి రైతులకు పంట సాగు సమయంలో సకాలంలో అందించాలన్నారు పకృతి వైపరీత్యాల తో నష్టపోయిన రైతులకు గ్రామాన్ని యూనిట్గా పరిగణించి ఎకరాకు 25వేల రూపాయల పరిహారాన్ని తక్షణమే అందించాలని రైతుల కళ్ళల్లోనే నేరుగా ప్రభుత్వమే మద్దతు ధరతో పంట ఉత్పత్తులు కొనుగోలు జరిపి 48 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని నల్లగాషా హరీష్ యాదవ్ డిమాండ్ చేశారు తమ పంట పొలాల్లో గతంలోని మూస సాగు విధానాలకు స్వస్తి పలికి వాతావరణ మార్పులకు అనుగుణంగా అధునాతన సేంద్రియ ఆర్గానిక్ వ్యవసాయం విధానాలను రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని హరీష్ యాదవ్ కోరారు రైతులకు తమ ప్రైవేటు అప్పులను తీర్చుకోవడానికి బ్యాంకుల నుండి రుణాలు తీసుకునే అవకాశం ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని పారిశ్రామికరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం రైతులను చిన్నచూపు చూడడం దురదృష్టకరమని హరీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని లేకుంటే సంపన్నుల అధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వి రమణ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని ఇది శుభ పరిణామం అని అన్నారు జస్టిస్ ఎన్వి రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు ఇది రైతన్నల రైతు కూలీల అభ్యున్నతికి నవ శకానికి నాంది పలుకుతుందని టిఆర్ఎస్ పార్టీ నాయకుడు హరీష్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేస్తూ అన్నదాత సుఖీభవ అంటూ అన్నదాతల అందరికీ నేడు ఏరువాక పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గారికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన...

-కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక):

వర్షాలు నిండుగా పడాలి...అన్నదాత కష్టాలు తీరాలి...బుధవారం రోజు ఏరువాక పౌర్ణమి సందర్భంగా గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ గారిని మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్క అందించి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం నాయకులు స్వామి నాయుడు, ప్రకాష్, సీనియర్ జర్నలిస్ట్ రామాంజనేయులు ఉన్నారు.





# అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మమాట-అంగన్వాడీ బాట

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలో ని కొత్తపల్లి గ్రామంలో బుధవారం రోజున అంగన్వాడీ కేంద్రం-1,అంగన్వాడీ-2 ఇంచార్జ్ పుష్ప ఆధ్వర్యంలో అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు నేర్చుకుంటారన్నారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో యూనిఫామ్స్,ఫ్రీస్కూల్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు దస్తగిరి,సత్యమ్మ మరియు ఆశవర్కర్స్ పాల్గొన్నారు.



# సద్దలోనిపల్లి ఘనంగా ఏరువాక పౌర్ణమి..

-వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు...-గ్రామాల్లో ఎద్దుల ఊరేగింపు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో బుధవారం రైతులు ఉత్సాహంగా ఘనంగా ఏరువాక పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించారు. పశువులకు స్నానాలు చేయించి, పోటాపోటీగా ముస్తాబ్ చేశారు. ఎద్దులకు కారింగులు, కోడిగుడ్లు గొట్టంతో తాపించారు. భక్షాలను ఎద్దులకు తినిపించి బసవేశ్వరుడి స్వరూపమైన కాడెద్దులకు పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు బొడ్రాయి, నుంచి ఆంజనేయస్వామి దశనక ట్ట వరకు పురవీధుల గుండాఎద్దులను ఊరికించారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా పద్ధతిలోనే టికెట్లు

బీసీలకు 42శాతం, ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తాం: లికిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ - 2 సమావేశం. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి గారు సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ సాయంత్రం బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం.. సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ... కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ గారి సిద్ధాంతంతో... రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు.అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు.ఈకార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవం కావటం వారిని కేఎల్ఆర్ అభినందించారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేసేందుకే కులగణన, రిజర్వేషన్లు

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాగొంతుక) :



అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసీ ఛైర్మెన్ అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హెచ్ సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను తో, సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో టౌన్ ప్లానింగ్ డిసీపి తులసి రామ్, ఏసీపి వెంకట రమణ, టీపిఎస్ సంతోష్, ఎస్ఎన్డిపి ఏఈ లు పవన్, యుగేందర్, రామచంద్ర మూర్తి అయ్యగారు, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటి ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కొత్త రమేష్, అందేల కిరణ్, సాయి, బ్యాండ్ రమేష్, రాకేష్, హరీష్, శశాంక్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసినఎమ్మెల్యేగాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాగొంతుక) :



కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396/- ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 81 మంది లబ్ధిదారులకు 81,09,396/- ఎనభై ఒక లక్ష తొమ్మిది వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు 81 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది. అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని, ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కాళేశ్వరం కమిషన్ వెనుక కాంగ్రెస్ కుట్రే %-% ఎమ్మెల్సీ నవీన్ ఘాటుగా రాష్ట్ర ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు%ౌ% త్వరలోనే సమాధానం చెబుతారు



షాద్ నగర్ /జూన్ 11(ప్రజా గొంతుక)హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) బుధవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరైన నేపథ్యంలో పాలమూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,"తెలంగాణ ప్రజలకు గౌరవంగా నిలిచిన నేతను వ్యక్తిగత స్థాయిలో వేదించడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది నిజానికి కేసీఆర్ గారిని బద్నాం చేయాలనే కుట్రే," అని వ్యాఖ్యానించారు.అలాగే, "రాష్ట్ర ప్రజలు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉన్నట్టుగా కనిపించవచ్చు%ౌ% కానీ అన్నీ గమనిస్తున్నారు. సరైన సమయం రాగానే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారు," అని హెచ్చరించారు.అంతేగాక, "రాష్ట్రాన్ని విడిపించేందుకు, అభివృద్ధికి బాటలు వేసిన నేతపై ఇలా వ్యవహరించడం అన్యాయమే కాదు, దుర్మార్గం కూడా. ప్రజలే తీర్పు చెప్పే రోజు దూరంలో లేదు," అని తెలిపారు.కేసీఆర్ విచారణ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయనతో సుదీర్ఘంగా చర్చించిన నవీన్ రెడ్డి, పార్టీ నేతలతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చించినట్లు సమాచారం.

# ఉద్యమకారులను గుర్తించకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతది

హైదరాబాద్ జూన్ 11 గన్ పార్క్.ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకాలను గుర్తించాలని లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మహిళా వేదిక నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్ గుండాల మండల అధ్యక్షులు గడ్డమీది పరశురాములు వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు గత ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యమకారులు కీలక భూమిక పోషించాలని అది మర్చిపోవద్దని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025



## బెజాడి మధుకర్ రెడ్డి కి సన్మానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం,తమ్మడపల్లి గ్రామంలో నూతనంగా పాల సెంటర్ చైర్మన్గా ఎన్నికైనటువంటి బెజాడి మధుకర్ రెడ్డి ని శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ యూత్ సభ్యులు కాసగోని రాజశేఖర్ ,పద్మ అజయ్ కుమార్ ,రంగు బాను చందర్, కంసాని జయవర్ధన్ రెడ్డి, మట్టి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిసిన జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 11 (ప్రజాగొంతుక) : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) గా ఎన్నికైన సందర్భంగా బుధవారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి జనరల్ సెక్రటరీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వి. జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు నాయకులను కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని, ఏఐసీసీ మరియు టీపీసీసీ ఇచ్చిన ఈ అవకాశం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయని, కాంగ్రెస్ పార్టీ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా నాలో ఉత్సాహం నింపినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు







## ఓదెలలో గో వృషభ కళ్యాణం

### ముఖ్యఅతిదులు గా పర బ్రహ్మనంద గిరి స్వాములు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రం లో కోదండరామాలయంలో రైతులు గో వృషభ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా టిఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , పంచముఖ హనుమాన్ పీఠం కరీంనగర్ నుండి పరబ్రహ్మానందగిరి స్వాములు హాజరై ప్రత్యేక పూజలతో గోవులకు కళ్యాణం జరిపించినారు. అనంతరం వారు మాట్లాడుతూ,, గోమూత్రంలో రోగ నిరోధక శక్తి ఎంతో ఉందన్నారు ఇంటింటికి ఒక గోవును పెంచాలని ఆక్సిజన్ ను తీసుకొని ఆక్సిజన్ ను వదిలిపెట్టే ఏకైక జంతువు గోవు అని అన్నారు. అలాగే ఆలయ ఆవరణలో రైతులందరూ అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,, పేదరికంలో ఉండి తల్లిదండ్రులు కూతురు పెళ్లి చేయని పరిస్థితిలో ఉంటే పెళ్లికి తన వంతుగా భోజన వసతి కల్పిస్తామన్నారు. అనంతరం పరబ్రహ్మ నందగిరి స్వామివారిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, బోడకుంట రామచంద్రం, బొంగోని మొండయ్య, ఏం బాడీ మల్లేష్, రామినేని కొమురయ్య, ఏం బాడీ సమ్మయ్య, హిందూ వాహిని కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాగొంతుక) : ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యంగా డివిజన్లో పర్యటిస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2, స్ట్రీట్ నెం. 3 లో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ స్థానిక నాయకులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై బుధవారం ఆయన పర్యటించారు. సందర్భంగా మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకొని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సత్తార్, అర్జున్, సత్యనారాయణ, సదానంద్, ఇబ్రహీం, ముకేష్ సింగ్, విజయ్ సింగ్, గణేష్, ప్రకాష్, చరణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.కె భవన్ వద్ద కేసీఆర్ కు మద్దతుగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీనాయకులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాగొంతుక) : కాలేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు బుధవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీనాయకులు చేరుకున్నారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కేసీఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అని, అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని, లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణమని అన్నారు. ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉంటుందని, అలంటి గొప్ప నాయకుణ్ణి ఎవ్వరూ ఏమి చెయ్యలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక ఇలాంటివి చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ బలపడు తున్నారని, బిఆర్ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారంలోకీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతినీ అనుసరిస్తున్నారని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని అన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, బాబాయ్, శంకర్ నాయక్, సతీష్, రాజు ముదిరాజ్, అవినాష్ రెడ్డి, శ్రీనివాస్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్లో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే గారు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారి తో కలిసి బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జిపిఆర్ఏ క్వార్టర్స్, ఖాజాగూడ, రాయదుర్గం ప్రాంతాల్లో పలు సమస్యలను పరిశీలించారు. ప్రథమంగా, జిపిఆర్ఏ క్వార్టర్స్లోని నర్మదా అపార్ట్మెంట్స్ సెల్లార్లో గత వర్షాకాలంలో నీరు నిలిచిపోయి. తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో, శాశ్వత పరిష్కారంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ను గంగాధర్ రెడ్డి కోరారు. అనంతరం ఖాజాగూడ చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు ఆనారోగ్య హానికరంగా మారిన నేపథ్యంలో, దాన్ని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న క్రీడా మైదానాన్ని చదును చేసి యువతకు క్రీడల అవకాశాలు కల్పించాలని కోరారు. రాయదుర్గం బస్తీల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు వాటర్ పైప్ లైన్ల కోసం ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ప్రశాంతి, ఎస్ఇ శంకర్ నాయక్, హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి, డీఈ విశాలాక్షి, ఎలక్ట్రికల్ డీఈ లక్ష్మీ ప్రియ, టౌన్ ప్లానింగ్ అధికారులు రామకృష్ణ, జీషణ్, ఎంటమాలజీ ఏఈ తనూజ, స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి



ప్రజా గొంతుక,చౌడాపూర్:తొలకరి వానలు పడగానే గ్రామాల్లో ఏరువాక సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీ.జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు ఎద్దులకు నాగలిని కట్టి ప్రత్యేక పూజలు చేసి వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు రైతులు.వర్షాలు సమృద్ధిగా కురిసి... పంటలు బాగా పండాలని పుడమి తల్లికి మొక్కుతారు.ఏరువాక సందర్భంగా పొద్దు గాలనే కాడెద్దులకు స్నానం చేయించి వాటి కొమ్ములకు రంగులు పూసి..మెడలో గజ్జెలు,గంటలతో అలంకరిస్తారు.ఏరువాక పౌర్ణమి వేడుకలు చౌడాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.రైతులు ఎడ్ల బడి లతో,ట్రాక్టర్ ల తో మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో ఊరేగింపు కార్యక్రమాలు జరుపుకున్నారు.ఈ వేడుకలను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు.గ్రామ దేవతలకు,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.నైవేద్యం పెట్టి ఆశీస్సులు తీసుకున్నారు.ఆ తర్వాత కాడెద్దులకు పూజలు చేసి పొలాల్లో వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు వచ్చే ఏరువాక పౌర్ణమిని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.సాగులో ఎలాంటి తిప్పలు రాకుండా చూడాలని పుడమి తల్లికి మొక్కుకున్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కమల పూల్ సింగ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 11: మెదక్ జిల్లా. శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మండల మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బుధవారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతులమీదుగా నియామక పత్రాన్ని కమలా పూల్ సింగ్ తీసుకోవడం జరిగింది. కమలా పుల్ సింగ్ మాట్లాడుతూ తన నియామకం కోసం కృషి చేసినటువంటి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి, సుహాసిని రెడ్డి కి, నాయకులకు,కార్యకర్తలకు మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్, పులి మామిడి నవీన్ గుప్తా కు,చింతల కర్ణాకర్ రెడ్డి కి,చింతల వెంకటరామిరెడ్డికి, కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ కి,నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవికి తన శ్రేయ శక్తుల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విధేయురాలుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పత్రిక ప్రకటనలో ఆమె తెలిపారు.



## కెసిఆర్ కు మద్దతుగా బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరు అవడంతో వారికి మద్దతుగా హైదరాబాద్లోని బి.ఆర్.కె భవన్కు రావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.దీంతో బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు హైదరాబాద్కు చేరుకున్నారు. జై కేసీఆర్ జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ప్లా కార్డులు పట్టుకొని మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, ఎంపిటిసిలఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, బాల్రెడ్డి, మహేందర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి చందు, మూషిని రాజు, కోనేటి స్వామి,ఎండి షబ్బీర్ ,వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి గంధ మల్ల నరేందర్ సిద్ధారెడ్డి, కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి సమస్యల పరిష్కారానికే భూ భారతి సదస్సు




ప్రజగొంతుకా న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో భూ భారతి సదస్సు బుదవారం తహసీల్దార్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భాస్కర్ సూచించారు అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయన్నారు ఎలాంటి సమస్యలు ఉన్న పిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు